క్లుప్తంగా

చదువుకు పేదరికం అడ్డు కాకూడదు

హన్మకొండ: చదువుకు పేదరికం అడ్డు కాకూడదని, పేద విద్యార్థులను వైద్యులుగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ జిల్లాకు ఒక వైద్య కళాశాలను స్థాపించారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఎంబీబీఎస్‌లో ప్రవేశం పొంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్న హనుమకొండ రాంనగర్‌కు చెందిన హర్షవర్ధిని, రెడ్డి కాలనీకి చెందిన కీర్తనను దాస్యం వినయ్‌భాస్కర్ సన్మానించి ఆర్థిక చేయూతనందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు తాడిశెట్టి విద్యాసాగర్, నల్ల సుధాకర్ రెడ్డి, సుగుణాకర్, చీకటి ఆనంద్ పాల్గొన్నారు.

అనాథలకు ఉచిత వసతి

హన్మకొండ అర్బన్: భోగవల్లి రాజేశ్వర్‌రావు మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న ఆర్ఫనేజ్ హోమ్‌లో 6నుంచి 18 ఏళ్లలోపు మగ పిల్లలకు ఉచిత చదువు, వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలను వసతి గృహంలో చేర్పించుటకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 98494 44454, 91544 66212, 97010 47002 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

అహ్మద్‌కు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని ఇంగ్లిష్ విభాగం పరిశోధకుడు ఖాజా శుజాత్ అహ్మద్‌కు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. టెస్టింగ్ అండ్ ఎవాల్యుయేషన్ ఆఫ్ ఇంగ్లిష్ ఇన్ ఇంజనీరింగ్ కాలేజెస్ ఇన్ టీఎస్ అండ్ ఏపీ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి అహ్మద్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. ఇంగ్లిష్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ దీపాజ్యోతి పర్యవేక్షణలో అహ్మద్ తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

రేపు ఘంటసాల గానావధానం

రామన్నపేట: ఈనెల 24న పోతన ఆడిటోరియంలో ఒడిశా రాష్ట్ర కళాకారులతో ఘంటసాల మాస్టారి ఔన్నత్యం తెలిపే ఘంటసాల మాస్టారి గానావధానం, పాటల గాన విభావరి, జీవిత ఘట్టాలను తెలిపే లఘునాటిక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ కోలహాలం రామ్‌కిశోర్ తెలిపారు. వరంగల్ కాకతీయ థియేటర్ వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ రహమతుల్లా, డాక్టర్ ఆనంద్ పాల్గొన్నారు.

ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి



హన్మకొండ: చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు డిమాండ్ చేశారు. ఈమేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన లేఖ రాశారు. ప్రధానికి రాసిన లేఖను హనుమకొండలో శుక్రవారం విడుదల చేసి శేషు మాట్లాడారు. ప్రధాని మోదీ చొరవ చూపితే రిజర్వేషన్లు అమలుకు నోచుకుంటాయన్నారు. సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు డాక్టర్ రాంబాబు, డాక్టర్ నరేందర్, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'బీసీలను దగా చేసిన కేంద్రం'

వరంగల్: తొమ్మిదిన్నర సంవత్సరాలుగా బీసీలను నమ్మించి, దగా చేసిన కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం.. నేడు మహిళా బిల్లు పేరుతో కొత్త నాటకం ఆడుతోందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు ఒక ప్రటనలో తెలిపారు. ఈక్రమంలో బీసీలంతా రాజ్యాధికారం కోసం సమర శంఖం పూరించాలని పేర్కొన్నారు.

ఫార్మ కో విజిలెన్స్‌పై అవగాహన

హన్మకొండ కల్చరల్: మూడవ నేషనల్ ఫార్మ కో విజిలెన్స్ వారోత్సవాలను పురస్కరించుకుని ఫార్మ కో విజిలెన్స్‌పై ప్రజలకు భద్రకాళి దేవాలయంలో వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. సదస్సులో దేవాలయం ఈఓ, అసిస్టెంట్ కమిషనర్ శేషుభారతి, పర్యవేక్షకులు అద్దంకి విజయ్‌కుమార్, ఫార్మకో విజిలెన్స్ రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ శ్రీనివాస్, వాగ్దేవి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చల్లా శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస రెడ్డి, డాక్టర్ ఎగ్గడి వెంకటేశ్వర్లు, హెడ్ ఫార్మకాలజీ డాక్టర్ శరవణభవ, హెడ్ ఫార్మ్‌డి డాక్టర్ మకరంద్ పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ గిరిజ, రష్మిత, అనూష, జుబిలి, శ్రీలేఖ, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు

రామన్నపేట: ములుగు రోడ్డు జంక్షన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి కుడి కాలు మోకాలు చిప్ప వరకు నుజ్జునుజ్జైన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తి వాహనం ఢీకొట్టిన ఘటనలో ప్రమాదానికి గురైన సదరు వ్యక్తి తీవ్ర రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడడం ఆందోళనకు గురిచేసింది. ఈ విషయంపై పోలీసులను వివరాలు అడగగా, ఎలాంటి వివరాలు తెలియరాలేదని వారు స్పష్టం చేశారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ



హనుమకొండ గాంధీనగర్‌లో కుంకుమ పూజ చేస్తున్న మహిళలు



13వ డివిజన్ శ్రీనివాసకాలనీలో..



ఖిలా వరంగల్: విశ్వనాథ కాలనీలో..

హన్మకొండ: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహిళలు శుక్రవారం కుంకుమ పూజ నిర్వహించారు. నగరంలో నవరాత్రి ఉత్సవాల మండపాల్లో నిర్వాహకులు కుంకుమ పూజకు ఏర్పాట్లు చేశారు. హనుమకొండ గాంధీనగర్ అభివృద్ధి కమిటీ, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, అశోక కాలనీలోని సాయిశ్రీ రాజ్‌కమల్ టవర్స్‌లో 108 ప్రసాదాలతో, హనుమాన్‌నగర్‌లో, వికాస్‌నగర్‌లో మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

శ్రీనివాసకాలనీలో..

దేశాయిపేట: దేశాయిపేట రోడ్డులోని శ్రీనివాసకాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కందుల శోభాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక కుంకుమ పూజ నిర్వహించారు. పూజా కార్యక్రమంలో మహిళలు ఉమాదేవి, అరుణ, రేవతి, లలిత, రూపాదేవి, రాధ, మాధవి, సోని, జ్యోతిర్మయి, కమిటీ బాధ్యులు విజయభాస్కర్ రెడ్డి, ప్రకాశ్‌రావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

శంభునిపేటలో..

ఖిలా వరంగల్: వరంగల్ శంభునిపేటలోని విశ్వనాథ కాలనీలో విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం శాస్త్రోక్తంగా సామూహిక కుంకుమ పూజ నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూజారి శర్మ, ప్రసన్నాంజనేయస్వామి దేవాలయ చైర్మన్ కర్నె రవీందర్ ఆధ్వర్యంలో గణనాథుడి ప్రత్యేక పూజలు జరిగాయి. గీతా రామ్మూర్తి, పెద్దజు మోహన్, ప్రసాద్, అశోక్, గోపి, బూర రమేష్, నాగేశ్వర్‌రావు, సత్యనారాయణ, కిట్టు రాజేష్, సదానందం, వాసుదేవ్ పాల్గొన్నారు.

హసన్‌పర్తిలో..

హసన్‌పర్తి: ఎర్రగట్టు గుట్ట సమీపంలోని వేంకటేశ్వర స్వామి కాలనీలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం కుంకుమ పూజ నిర్వహించారు. పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సత్యసాయికాలనీలో..

నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని 55వ డివిజన్ భీమారంలో శుక్రవారం కుంకుమపూజ నిర్వహించారు. ఆయా కాలనీలకు చెందిన మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

కాకతీయ కాలనీలో..

హన్మకొండ అర్బన్: నగరంలోని కాకతీయ కాలనీలో ఫ్రెండ్స్ యూత్ గజానన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శుక్రవారం కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కుంకుమ పూజలో అధిక సంఖ్యలో కాలనీ మహిళలు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

కాశిబుగ్గలో..

కాశిబుగ్గ: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాశిబుగ్గలో పలు వినాయక మండపాల వద్ద శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక సొసైటీ కాలనీలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక కుంకుమ పూజలు చేశారు.



హసన్‌పర్తి: సత్యసాయికాలనీలో..



హన్మకొండ అర్బన్: కాకతీయ కాలనీలో..



కాశిబుగ్గ: సొసైటీ కాలనీలో..

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

మడికొండ: మహిళా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని మడికొండలోని రాజరాజేశ్వరి గార్డెన్‌లో, భట్టుపల్లిలోని ఏజీఆర్ గార్డెన్‌లో మహిళా సంఘాల వార్షిక మహాసభలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శుక్రవారం హాజరై మాట్లాడారు. పావలా వడ్డీ రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చే రుణాలను కుటుంబ అవసరాలకు కాకుండా ఆర్థిక ప్రగతికి ఉపయోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో రైతుబంధు జిల్లా సమితి అధ్యక్షురాలు ఎల్లావుల లలితాయాదవ్, పీఏసీఎస్ దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి, 44, 45, 46, 64వ డివిజన్ల కార్పొరేటర్లు జలగం అనిత, ఇండ్ల నాగేశ్వర్‌రావు, మునిగాల సరోజన, ఆవాల రాధికరెడ్డి, డివిజన్ల అధ్యక్షులు రమేష్, దువ్వ శ్రీకాంత్, బొల్లికొండ వినోద్‌కుమార్, గాండ్ల భిక్షపతి, కాశ్వేరపు రాజేందర్, వెన్నమల్ల రమేష్, బోగి లింగమూర్తి, పెనుకుల రవీందర్, దువ్వ నవీన్, ఈదురు అనిల్, మెప్మా అధికారులు టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ రాజేష్‌కుమార్, టౌన్‌మెషిన్ కోఆర్డినేటర్ రమేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీనివాసులు, శ్రీలత, జీవనజ్యోతి, ఆర్పీలు విమల, వీఓలు, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



నిరసన దీక్షలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కేయూ క్యాంపస్ / హన్మకొండ అర్బన్: రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మిస్రీన్ సుల్తానా, మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నగరంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.5 వేల కోట్ల దాకా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. అవి రాకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్ అనూష, జిల్లా కమిటీ సభ్యురాలు మయూరి, సభ్యులు మంద వికాస్, ప్రవీణ్, రాజ్‌కుమార్, సందీప్, సాయికుమార్, నవీన్, శివ, విద్యార్థులతు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి



ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న ఈ - పంచాయతీ ఆపరేటర్లు

కరీమాబాద్: వరంగల్ జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న ఈ - పంచాయతీ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని సంఘం నాయకులు కోరారు. ఈమేరకు వరంగల్ కలెక్టరేట్ కార్యాలయం ఏఓ శ్రీకాంత్‌కు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దివ్య ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అలాగే, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో ఏఓ జయలలితకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 -15 నుంచి ఈ- పంచాయతీ ఆపరేటర్లుగా పనిచేస్తున్న తమకు ప్రభుత్వం జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ వర్తింపజేయడమే కాకుండా ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆపరేటర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, శైలజ, రమేష్, బాబు, గుణశ్రీ, సురేష్, ప్రణవ్, నవీన్, సతీష్, సురేష్, షబానా, సునీత, అనిత, స్రవంతి, మౌనిక, సరిత, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానవంతులకు ఉద్యోగావకాశాలు మెండు



ఆనంద్ కిషోర్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్

హన్మకొండ అర్బన్: జ్ఞానవంతులకు ఉద్యోగావకాశాలు మెండుగా ఉంటాయని ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్ అన్నారు. నగరంలోని వడ్డెపల్లి పింగిళి మహిళా కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రమౌళి అధ్యక్షతన ఫిజికల్ సైన్స్ మొదటి సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమానికి ప్రొఫెసర్ ఆనంద్ కిశోర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నేటితరం విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞావంతులుగా ఉంటేనే ఈ పోటీ ప్రపంచంలో రాణించగలుతారని తెలిపారు. అనంతరం ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్‌ను కళాశాల అధ్యాపకులు సన్మానించారు. కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ విభాగాధిపతులు స్నేహలతారెడ్డి, మాధవి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, పరీక్షల నియంత్రణాధికారి రామకృష్ణారెడ్డి, అకడమిక్ కో ఆర్డినేటర్ పార్వతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం

కాశిబుగ్గ: రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన నెక్కొండ - ఇంటికన్నె రైల్వే స్టేషన్ల మధ్య శుక్రవారం చోటుచేసుకుంది. సుమారు 25 - 30 ఏళ్ల మధ్య వయస్సుగల మృతుడి మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపరిచినట్లు పోలీసులు తెలిపారు. వివరాలకు ఎస్సై ఐలయ్య లేదా 99594 25483, 87126 58585 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

వైభవంగా గణపతి నవరాత్రోత్సవాలు



కాంతారావును సన్మానిస్తున్న అసోసియేషన్ బాధ్యులు



హసన్‌పర్తి: పూజలు నిర్వహిస్తున్న భక్తులు

హన్మకొండ అర్బన్: నగరంలోని వడ్డెపల్లిలోని జీఎంఆర్ బృందావన్ అపార్ట్‌మెంట్స్‌లో అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీ విజయ గణపతి నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. శుక్రవారం కవి, రచయిత వరికొండ కాంతారావు కవితా సమ్మేళనం, నృత్యకారిణి స్రవంతి కూచిపూడి కళాక్షేత్రం అధ్యక్షురాలు తాడూరి రేణుక శిష్య బృందం నృత్య ప్రదర్శన, సూత్రపు అభిషేక్.. అన్నమాచార్య కీర్తనలు నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గోలి రవీందర్, రామచంద్రారెడ్డి, కోశాధికారి దొంగరి నవీన్, సభ్యులు పాల్గొన్నారు.

హసన్‌పర్తిలో పూజలు

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండల కేంద్రంలోని ఫార్చ్యూన్ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహానికి శుక్రవారం పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ ఇన్‌స్పెక్టర్ గోపి, అపార్ట్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు బొక్క కుమార్, ప్రధాన కార్యదర్శి జనగాని శివకుమార్, కోశాధికారి దేశిని శ్రీధర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు

కాశిబుగ్గ: కాశిబుగ్గలో పలు వినాయక మండపాల వద్ద శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కాశిబుగ్గ: పూజలు చేస్తున్న సంఘం సభ్యులు

కాశిబుగ్గ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి లక్ష్మి గణపతి సహకార పరపతి సంఘం సభ్యులు పంచామృతాలతో అభిషేకించి అఖండ హారతులు ఇచ్చారు.

రత్నగర్భ గణపతి దేవాలయంలో..

కాశిబుగ్గ: వరంగల్ దయానందకాలనీలోని రత్నగర్భ దేవాలయంలో భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. గణపతి నవరాత్రులను పురస్కరించుకుని అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణచందర్‌రావు, దొడ్డ పోలయ్య, రాంబాబు, హరికృష్ణ, కాపు శ్రీనివాస్, కాపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ మండపాల వద్ద అన్నదానం



వరంగల్: కూరగాయల మార్కెట్‌లో అన్నదానం



నయీంనగర్: భోజనం వడ్డిస్తున్న చీఫ్ విప్

వరంగల్: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నగరంలోని ఉత్సవ మండళ్ల నిర్వాహకులు శుక్రవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా వరంగల్ లక్ష్మీపురం మార్కెట్‌లో కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ వర్తక సంఘం నాయకులు జారతి శ్రీనివాస్, బూరుగుపల్లి శ్రీనివాస్, కర్ర వెంకటేశ్వరరావు, మల్లూరి బాబురావు, బేతి అశోక్ బాబు, రేపల్లె రాజు, బేతి రాజు, కామారం రాజు, ఎస్.సత్యనారాయణ, మల్లేశం, హరినాథ్, పాటల రవి, భద్రయ్య, సుధాకర్, వీరయ్య పాల్గొన్నారు.

ఎల్బీనగర్ తారకరామ వీధిలో..

స్వర్ణ భారతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదానం గోరంటల లక్ష్మి - రాజేష్ దంపతులు ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ ఎండీ.పుర్కాన్ ప్రారంభించారు. కార్యక్రమంలో స్కాలర్స్ స్కూల్ అధినేత ఎస్.వెంకట్రాజం దంపతులు, స్వర్ణ భారతి యూత్ అధ్యక్షుడు ఆకెన వెంకటేశ్వర్లు, సభ్యులు గాదె భిక్షపతి, ఆకెన రవి, గాజర్ల మధు, సర్వ సుధాకర్, ఆకెన కిరణ్, బండారి నరేష్, కొండి ప్రభాకర్, గాదె ప్రభాకర్ పాల్గొన్నారు.

6వ డివిజన్‌లో..

నయీంనగర్: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6వ డివిజన్ కమ్మరివాడ విశ్వబ్రాహ్మణ విజ్ఞాన మందిరంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చెన్నం మధు, నాయకులు సుమన్, అజయ్, రాజేందర్, ఆరీఫ్, ప్రదీప్, హరీశ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

శ్వేతార్క ఆలయంలో జేష్ఠాదేవి పూజలు



కాజీపేట: కాజీపేట పట్టణంలోని స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో మహిళలు శుక్రవారం జ్యేష్ఠాదేవి పూజలు నిర్వహించారు. స్వామివారికి శతాధిక నారికేళ పానీయంతో అభిషేకం నిర్వహించారు. 308 కిలోల పసుపును భక్తుల నుంచి సేకరించి 5ఫీట్ల ఎత్తుతో పసుపు గౌరమ్మను తయారుచేశారు. అమ్మవారికి పట్టుచీర కట్టి ఆభరణాలతో అలంకరించారు. దేవాలయ వ్యవస్థాపకుడు ఐనవోలు అనంత మల్లయ్యశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో భక్తులతో ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు రాధాకృష్ణశర్మ, సాయికృష్ణశర్మ గౌరీపూజ చేయించారు. ఉత్సవాల ఇన్‌చార్జ్ తుమ్మ శ్రీనివాస్, భాస్కర్ రావు, రమాదేవి, రజిత, అనురాధ, ఉమాదేవి, సాయికుమారి, శ్రీనమ్మ, విజయలక్ష్మి, విజయకోటి, సులోచన, సుజాత, సరోజన పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో 'పోషణ మాసం'

మడికొండ: కాజీపేట మండలం రాంపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర బాలికల్లో రక్తహీనత, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. రక్తహీనతకు గురైతే ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలని చెప్పారు. విజయలక్ష్మి, సువర్ణ, స్వప్న, శ్రీదేవి, సుమ, రఫికా బేగం, శారద, మంజుల, సంధ్య, స్వరూప, జ్యోతి, రజిత, పద్మ పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి నృత్యం

హన్మకొండ: హనుమకొండ కనుకదుర్గ కాలనీలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కూచిపూడి నృత్యం అలరించింది. నృత్య స్రవంతి కూచిపూడి నృత్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో గురువారం రాత్రి 30మంది నృత్య కళాకారులు చేసిన నృత్యం భక్తులు, కాలనీ వాసులను అలరించింది. కళాకారులకు కార్పొరేటర్ గుజ్జుల వసంత బహుమతులు అందజేశారు.

రైల్వే సీనియర్ డీఎంఈకి సన్మానం

కాజీపేట రూరల్: కాజీపేట డీజిల్ లోకోషెడ్ రైల్వే సీనియర్ డీఎంఈ స్వరాజ్‌కుమార్‌ను పూర్వ విద్యార్థులు శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1984 -85లో 10వ తరగతి బ్యాచ్‌కి చెందిన కాజీపేట ప్రాంతవాసి స్వరాజ్‌కుమార్.. దక్షిణ మధ్య రైల్వే జోన్ మౌలాలి సికింద్రాబాద్ నుంచి కాజీపేట డీజిల్ లోకోషెడ్ సీనియర్ డీఎంఈగా ఇటీవల బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు నాటి పూర్వ విద్యార్థులు సుంచు అశోక్, మర్యాల కృష్ణ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు ఆయనను కలిసి నాటి బాల్యం, మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బొల్లికొండ వెంకటేష్, అలువాల అనిల్‌కుమార్, పప్పుల గోవర్ధన్, పోతుల సాంబయ్య, మద్దెల రవీందర్, ఎండీ.మక్సూద్, యాదగిరి, రావుల దయాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

హన్మకొండ అర్బన్: అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాదిగలకు ఇచ్చిన హామీని బీజేపీ నిలబెట్టుకోవాలని ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ అంబాల చంద్రమౌళి డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు వేల్పుల సూరన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేష్, జిల్లా కన్వీనర్ గంగారపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అంకిళ్ల రాజు, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దూడల శ్రీనివాస్, ఎంఎస్‌పీ జిల్లా కన్వీనర్ రాజారపు భిక్షపతి, ఎంవైఎస్ నాయకులు చేతళ్ల శివ, నాయకులు నారాయణ, వెంకటస్వామి, కిరణ్, సంపత్, దుర్గాప్రసాద్, రవీందర్, భిక్షపతి, మహేష్, రవికుమార్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

యూబ్లడ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి

హసన్‌పర్తి: ప్రతీఒక్కరు యూబ్లడ్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని మరో పది మందికి దానిపై అవగాహన కల్పించాలని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ సూచించారు. ఎర్రగట్టు గుట్ట సమీపంలోని షైన్ రెసిడెన్షియల్ పాఠశాలలో యూబ్లడ్ యాప్‌పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూ బ్లడ్ యాప్.. ప్రాణపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి రక్తదాతలకు మధ్య వారధిగా పనిచేస్తోందని వివరించారు. కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్లు జక్కుల శ్రీనివాస్‌యాదవ్, రాజేంద్రప్రసాద్, రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నిన్న కాంగ్రెస్.. నేడు మళ్లీ బీఆర్ఎస్‌లోకి..

హసన్‌పర్తి: రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరిన 65వ డివిజన్ బీఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు శ్రీపతి అశోక్.. శుక్రవారం మళ్లీ సొంతగూటికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే రమేష్ ఆహ్వానించారు. అశోక్‌తో పాటు పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. హసన్‌పర్తి మండలం సిద్దాపురంలో బుడిగజంగాల, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.10 లక్షల ప్రొసీడింగ్‌ను ఎమ్మెల్యే శుక్రవారం అందించారు.

వర్సిటీ సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం

కేయూ క్యాంపస్: ప్రభుత్వ యూనివర్సిటీల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నాయకులు హెచ్చరించారు. కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్‌డీ రెండో కేటగిరీ అడ్మిషన్లలో అవకతవకలు జరిగాయని ఆందోళన చేసిన విద్యార్థి నాయకులపై దాడి చేయించి పోలీసులతో కొట్టించిన వీసీ తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ శ్రీనివాస్‌రావును బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ కేయూ పరిధిలోని దూరవిద్యా కేంద్రం ఆవరణలో చేస్తున్న విద్యార్థి జేఏసీ నిరసన దీక్షలు శుక్రవారం 17వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో కేయూ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మంద వీరస్వామి, మాచర్ల రాంబాబు, అంకెళ్ల శంకర్, అంబాల కిరణ్, ఆరెగంటి నాగరాజు, మట్టెడ కుమార్, జేఏసీ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతియాదవ్, నాయకులు మేడ రంజిత్‌కుమార్, వెంకటరెడ్డి, విజయ్‌కన్నా, బొట్ల మనోహర్, ఎండీ.పాషా, కాయిత నాగరాజు, మచ్చ పవన్ కల్యాణ్, నిమ్మల రాజేష్, రమేష్, భార్గవ్, జగన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధారాలతో చర్చకు రావాలి

కేయూ క్యాంపస్: పీహెచ్‌డీ రెండో కేటగిరీ అడ్మిషన్లలో పారదర్శకత ఉంటే డీన్లు ఆధారాలతో చర్చకు రావాలని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అంబాల కిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు కష్టపడి చదివి మంచిమార్కులు తెచ్చుకొని ఓపెన్ కేటగిరీలో సీట్లు పొందారని పేర్కొన్నారు. డబ్ల్యూఎస్ సీట్ల కారణంగా ఎంతోమంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు సీట్లు కోల్పోయారని తెలిపారు.

కవితను కలిసిన జాగృతి నాయకురాలు

కాశిబుగ్గ: తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను వరంగల్ కాశిబుగ్గకు చెందిన జాగృతి రాష్ట్ర నాయకురాలు నూకల రాణి శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ కవిత ఢిల్లీలో చేసిన పోరాటంతోనే కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చిందంటూ కవితకు ఆమె అభినందనలు తెలిపారు.

కొనసాగుతున్న కాంట్రాక్టు లెక్చరర్ల దీక్షలు

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లోని కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాకతీయ యూనివర్సిటీ టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో క్యాంపస్‌లోని పరిపాలన భవనం ఎదుట నిర్వహిస్తున్న నిరాహార దీక్షలు శుక్రవారం 19వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలకు పలువురు సంఘీభావం తెలిపారు. దీక్షలో కుక్టా అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, డాక్టర్ ఆసిం ఇక్బాల్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సారంగపాణి, రాజేష్‌రెడ్డి, రాజన్‌బాబు, ఆర్‌డీ.ప్రసాద్, అనిల్‌కుమార్, మధుకర్‌రావు, వీణ, స్వప్న, చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డీలకు సరిపోని ప్రభుత్వ సహాయం



హన్మకొండ: మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న సాయం వడ్డీలకే సరిపోవడం లేదని మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ధర్ముల రామ్మూర్తి అన్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిల పార్కు వద్ద పాఠశాల మధ్యాహ్న భోజన వర్కర్లు ధర్నా చేశారు. రామ్మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వంట చేసే వర్కర్లు కటిక దారిద్ర్యంలో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధర్నాకు సీపీఐ జిల్లా నాయకులు రవి, ఐలయ్య సంఘీభావం తెలిపారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875 | 9505507575
9010299096 | 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎల్. రాజేష్ వర్మ (SR) : 9885438059 (హన్మకొండ)
కె. సుధాకర్ (ACO) : 9177258410 (హన్మకొండ)
పి.చంద్రశేఖర్ (ACO) : 8074606274 (వరంగల్)
జి. రవియాదవ్ (ACO) : 9032782191 (కాజీపేట)